క్లుప్తంగా

ప్రత్యేక ప్రార్థనలు

చిక్కడపల్లి: గోల్కొండ క్రాస్‌రోడ్‌లోని హెబ్రోన్ చర్చిలో గురువారం సాయంత్రం యూత్ రిట్రీట్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హెబ్రోన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కూడికలో నగరం నలు మూలల నుంచి యువతీయువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూణేకు చెందిన దైవ సేవకుడు బ్రదర్ చవాన్ బైబిల్‌లోని దైవ సందేశాలను బోధించారు. యువత నడుచుకోవాల్సిన అంశాలపై అవగాహన కలిగించారు. హెబ్రోన్ దైవసేవకుడు బ్రదర్ జోసెఫ్ పి.కురియన్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

కవాడిగూడ: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పలువురు రాజకీయ ప్రముఖులు పిలుపునిచ్చారు. గురువారం ఇందిరాపార్కులో ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షుడు అతినగరం సుదేష్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి రాజకీయ చైతన్య వేదిక కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెస్ శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు రచనశ్రీ, పావని, రవిచారి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పద్మశాలిలంతా ఏకతాటిపై వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు.

సాంకేతిక విద్యపై అవగాహన పెంచుకోవాలి

కవాడిగూడ: ప్రతి విద్యార్థి సాంకేతిక విద్యా రంగంలో అవగాహన పెంచుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఇన్‌టెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 మంది పేద విద్యార్థులకు ఉచితంగా ట్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ విశ్వనాథం మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2014 నుంచి ఇప్పటి వరకు 400 మంది విద్యార్థులకు కంప్యూటర్ ల్యాప్‌టాప్‌లను అందజేశామన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు హేమంత్‌కుమార్, చీఫ్ అడ్వైజర్ మహేందర్, టీఆర్‌ఎస్ నాయకులు జయసింహ, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమ శిక్షణ ముఖ్యం

నల్లకుంట: విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని ఓయూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిషన్‌రావు అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని గురువారం న్యూ నల్లకుంటలోని బ్రాహ్మణ స్టూడెంట్స్ హాస్టల్ ట్రస్ట్(బీఎస్‌హెచ్‌టీ) గ్రంథాలయంలో హాస్టల్ విద్యార్థులు, ట్రస్ట్ సభ్యుల సమావేశం జరిగింది. బీఎస్‌హెచ్‌టీ అధ్యక్షుడు మంత్రి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ప్రొ. కిషన్‌రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జీవితంలో ఆర్థికంగా స్థిరపడిన వాళ్లు తమకు తోచిన విధంగా ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూతనందించాలని సూచించారు. సీఎస్ఐఆర్–ఐఐటీసీ పూర్వ డైరెక్టర్ గ్రేడ్ సైంటిస్ట్ డాక్టర్ సంపత్‌కుమార్, బీఎస్‌హెచ్‌టీ కార్యదర్శి కోదాటి యుగంధర్, కోశాధికారి ఆర్‌ఎస్‌కే భూపాల రావు, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ దేశ సేవలో మొదటి మెట్టు

కాచిగూడ: ఎన్‌సీసీలో చేరడం దేశానికి సేవ చేయడంలో మొదటిమెట్టు ఎక్కినట్లని బద్రుకా కళాశాల సెక్రటరీ శ్రీకిషన్ బద్రుక పేర్కొన్నారు. కాచిగూడలోని కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ.. తమవంతు దేశానికి సేవ చేయడానికి ఎప్పుడూ ముందుండాలన్నారు. కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ అభిరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ కుమార్, డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ జానకిరామ్ పాల్గొన్నారు.

'గవర్నర్‌పై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'

ముషీరాబాద్: రాష్ట్ర గవర్నర్ తమిళిసైపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగపరిమల అన్నారు. ఈ మేరకు గురువారం విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అధ్యక్షుడు సంగెం సూర్యారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ ముదిరాజ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఉద్యమకారుడు బీసీలను ఐక్యం చేయడంలో తెలంగాణ కీలక భూమిక పోషించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సైతం అవమానపరిచే విధంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడేదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌ముదిరాజ్, శివయ్యముదిరాజ్, రాజు, జంయ్యయాదవ్, అరుణ్ పాల్గొన్నారు.


చిన్నారులతో రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి


రిసాల ఖుర్షీద్ జాహిలో.. అంజన్‌కుమార్‌యాదవ్


పార్సిగుట్ట రోడ్డులో.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్


కమిషనర్ కార్యాలయంలో.. అహ్మద్ నదీమ్, దేవేందర్‌రెడ్డి

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికార, అనధికార ప్రముఖులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచి పెట్టారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ల బృందం


నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో.. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్


అస్త్రా భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర


తిలక్‌నగర్‌లోని శ్రీ విద్య సెంకడరీ స్కూల్‌లో..


వేడుకల్లో ముఠా జయసింహ, రాకేశ్, పద్మానరేష్


అంబర్‌పేటలోని బీసీ హాస్టల్ వద్ద .. ఎంపీ ఆర్.కృష్ణయ్య


లింగంపల్లిలో.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


కాచిగూడలో.. కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్


గాంధీనగర్‌లో.. కార్పొరేటర్ పావని


రాంనగర్ చౌరస్తాలో.. ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సునీతాప్రకాష్‌గౌడ్


రాంనగర్ మీసేవా కేంద్రం వద్ద.. కార్పొరేటర్ సునీతప్రకాష్‌గౌడ్


బాగ్‌లింగంపల్లి శ్రీరామ్‌నగర్ బస్తీలో.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్


వీఎస్టీ యూనియన్ కార్యాలయంలో..


ఇందిరాపార్కు చౌరస్తాలో.. కార్పొరేటర్ రచనశ్రీ


రాంనగర్‌లోని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ..


అడిక్‌మెట్‌లో..బీజేపీ రాష్ట్ర నాయకులు సి.కె.శంకర్‌రావు


ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో.. నల్లకుంట కార్పొరేటర్ అమృత


కాచిగూడ వైశ్య హాస్టల్‌లో.. బండారు కృష్ణయ్య


ఐపీఎంలో.. ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల


అడిక్‌మెట్‌లో.. టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి జి.ఎన్.కేశవ్ తదితరులు


ఏంజెల్స్ ప్రీ స్కూల్‌లో..

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం

కవాడిగూడ: కేంద్ర ప్రభుతం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు రాజీలేని పోరాటం చేస్తామని కిసాన్‌మోర్చా ప్రతినిధులు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన మూడు నల్లచట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బాగ్‌లింగంపల్లి, వీఎస్‌టీ, బస్ భవన్, ఆర్టీసీ క్రాస్ రోడ్, ఆశోక్‌నగర్ మీదుగా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌కు చేరుకుంది. ఈ ర్యాలీలో సంయుక్త కాసిన్ మోర్చా ప్రతినిధులు టీ.సాగర్, వి.కోటేశ్వర్‌రావు, ఎం.వెంకన్న, రాయల చంద్రశేఖర్, ఎం.వెంకటేష్, వెంకటయ్య, జంగారెడ్డి, పశ్యపద్మ, బి.కొండల్, ఆర్.వెంకటరాములు మాట్లాడుతూ.. 2006 అటవీ హక్కు చట్టం ప్రకారం రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్యవైశ్యుల సేవలు హర్షణీయం

కాచిగూడ: వైశ్య సామాజిక వర్గానికి కాచిగూడ వైశ్య హాస్టల్ చేస్తున్న సేవలు హర్షణీయమైనవని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటి రెగ్యూలేటరి కమిషన్ మెంబర్ (ఫైనాన్స్) బండారు కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కాచిగూడలోని వైశ్య హాస్టల్‌లో హాస్టల్ అధ్యక్షుడు వెంపటి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు జ్ఞానాన్ని పెంచుకుంటూ ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకెళ్లాలని సూచించారు. వైశ్య హాస్టల్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బూర్గు సూర్యప్రకాష్ రావు, కార్యదర్శి కొత్రికే భాస్కర్ గుప్తా, రుద్రంగి వెంకటేశ్వర రావు, ఉప్పల రాజేశ్వర్, పబ్బతి రవిప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి

కాచిగూడ: సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావు అన్నారు. గురువారం కాచిగూడలోని మున్నూరు కాపు మెడికల్ అండ్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను ఉచితంగా అందజేశారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఆకుల పాండురంగారావు, దడువై రాఘవేందర్, పిల్లి శ్రీనివాస్‌రావు, మంద సూర్యప్రకాష్, డాక్టర్ కొండా శ్రీనివాస్ రావు, పోగాకు ప్రశాంత్ పాల్గొన్నారు.

అభినందనలు


కాచిగూడ: చంచల్‌గూడ జైలు కళాశాలలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. విద్యార్థుల కరాటే ప్రతిభను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు విద్యార్థులను సత్కరించి, మెమొంటోలను బహూకరించి అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, కరాటే విద్యలో మరింత ఉన్నతంగా రాణించాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డీఐజీ హైదరాబాద్ రేంజ్ మురళీబాబు, వరంగల్ రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీనివాస్, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భక్తి గీతాల కచేరి

నల్లకుంట: వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ సాయిశృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో భక్తి గీతాల కచేరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసుడు, ఆలిండియా రేడియో, టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణ మూర్తి, వర్ధమాన గాయినీమణులు నందిని, యామిని శిష్య బృందం ఆలపించిన అమ్మవారి భక్తి గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

చిక్కడపల్లి: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. గురువారం శ్రీ పంచమి సందర్భంగా శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాన్ని కుటుంబసమేతంగా ఆయన దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిభావం పెంపొందించుకోవడం ద్వారా మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న కోలేటి దామోదర్‌గుప్తా, కుటుంబ సభ్యులు

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి


చండీ హోమం, పూర్ణాహుతి చేస్తున్న అర్చక స్వాములు

నల్లకుంట: న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారాంజనేయ సరస్వతి ఆలయంలో గురువారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదినం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూల విరాట్‌ను 100 కలశాలు, 100 లీటర్ల ఆవుపాలతో అభిషేకం కావించారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్రాలు, వివిధ రకాల కూరగాయల మాలలతో శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలు, కొబ్బరి కాయలు హోమంలో వేసి ఆవు నెయ్యితో పూర్ణాహుతి కావించారు.

నేడు ఫణి భార్గవ్ జయంతి సభ

చిక్కడపల్లి: కళానిలయం సంస్థ శ్రీ త్యాగరాయ గాన సభ సంయుక్త ఆధ్వర్యంలో కళా సుబ్బారావు కళా వేదికలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు తెలంగాణ వీరాభిమాని, యువ విద్యార్థి నాయకుడు ఫణి భార్గవ్ జయంతి సభను నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి సురేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరుగనున్న సభా కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ కేవీ రమణాచారి, డాక్టర్ ఎం.కే.రాము, కళా జనార్ధనమూర్తి, బైస దేవదాసు, డాక్టర్ రెంటాల జయదేవ్(సాక్షి సీనియర్ జర్నలిస్ట్) అతిథులుగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సభలో వయోధిక కమ్యూనిస్టు(ఎం) నాయకుడు అన్నె అచుత్య రామయ్యకు ఆత్మీయ సత్కారం జరుగుతుందని సురేందర్ వివరించారు. అదే విధంగా కవి డాక్టర్ నాళేశ్వరం శంకరం, జర్నలిస్ట్ దామోదర్‌కు, గీత రచయిత అజయ్‌కుమార్‌కు, కళాకారుడు అంజికి, వేద పండితుడు ఆర్.ఎస్.వీణాపాణి శాస్త్రిని ఘనంగా సత్కరించి, ఫణి భార్గవ్ జ్ఞాపకార్థం నగదు పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.